RS MEDIA

నేటి దిక్సూచి
తెలుగు దిన పత్రిక

TGTEL/25/A3190

ప్రచురణ : రంగారెడ్డి | సంపుటి :1 | సంచిక:135 | ఎడిటర్ : పాలగొని అలివేలు | బుధవారం 10 జూన్ 2026 | పేజీలు:08 | వెల 2/

నేటి దిక్సూచి
తెలుగు దినపత్రిక
రిపోర్టర్స్ కావలెను
• జిల్లా బ్యూరో లు
• జిల్లా ఇంచార్జి లు
• నియోజకవర్గ రిపోర్టర్లు
• మండల రిపోర్టర్లు
Call : 9100900931

## కిమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను

# పరామర్శించిన డిప్యూటీ సీఎం

**- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద స్థలాన్ని పవన్ పరిశీలన -బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ**

**-నిపుణుల కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు--త్వరలో కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహిస్తానని వెల్లడి**

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖకు చేరుకున్న ఆయన కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులను స్వయంగా అడిగి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. అనంతరం స్టీల్ ప్లాంట్‌లోని ప్రమాద స్థలాన్ని పరిశీలించి యాజమాన్యం, ఉన్నతాధికారులతో మాట్లాడారు.

ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. గాయపడిన వారికి రూ. 10 లక్షల చొప్పున సాయం అందిస్తామని, వారి పూర్తి చికిత్స ఖర్చులను ఆర్.ఐ.ఎన్.ఎల్. భరిస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగం కల్పిస్తామన్నారు.



పదవీ విరమణ ప్రయోజనాల కింద రెగ్యులర్ ఉద్యోగులకు రూ. 1.72 కోట్లు, కాంట్రాక్టు ఉద్యోగులకు రూ. 45.75 లక్షలు అందుతాయని వివరించారు. మృతుల పిల్లల చదువులకు కూడా యాజమాన్యం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.గత 30 ఏళ్లలో ఇలాంటి ఘోర దుర్ఘటన జరగలేదని పవన్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన ముందు రోజు రాత్రి కూడా ప్లాంట్‌లో ఇలాంటి చిన్న సాంకేతిక లోపం తలెత్తిందని, అయితే రాత్రి వేళ కార్మికులు ఎవరూ లేకపోవడం వల్ల ఎవరికీ తెలియలేదని తన దృష్టికి తెచ్చారని ఆయన వివరించారు. ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాలు, యంత్రాల ఆధునీకీకరణపై దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని, వారి నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.స్టీల్ ప్లాంట్ కార్మికుల సమస్యలపై, వారి భద్రతపై త్వరలోనే ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి స్వయంగా కార్మికులతో మాట్లాడతానని పవన్ హామీ ఇచ్చారు. ఇలాంటి ఘోర ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం బాధపడి వదిలేయకుండా.. ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు యాజమాన్యం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నేడు విశాఖకు

# జగన్ రాక

**స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు పరామర్శ**



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని రేకెత్తించింది. ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను, అలాగే గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించేందుకు వైసీపీ అధినేత జగన్ రేపు విశాఖలో పర్యటించనున్నారు.

ఈ ప్రమాదంపై జగన్ ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ఆయన స్పందిస్తూ... బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని స్థానిక వైసీపీ నాయకులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు పార్టీ శ్రేణులు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. నిన్న సాయంత్రం స్టీల్‌ప్లాంట్‌లో ఒక పెద్ద పేలుడు సంభవించింది. 150 టన్నుల లాడిల్ నుండి కరిగిన ఉక్కు ఒక్కసారిగా కిందపడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా... మరో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.

# సన్నీ లియోన్‌కు సీఐడీ నోటీసులు

**రూ. 2,400 కోట్ల అక్రమ డిపాజిట్లు సేకరించిన శివమ్ అసోసియేట్స్**
**ఈ కంపెనీ అధినేత నిర్మించిన సినిమాలో ఐటెం సాంగ్ చేసిన సన్నీ**
**కోటి రూపాయలు పారితోషికంగా ఇచ్చినట్టు గుర్తించిన సీఐడీ**

శివమ్ అసోసియేట్స్ అధినేత 2023లో 'ఛాంపియన్' అనే సినిమాను నిర్మించాడు. ఈ చిత్రంలో ఒక ఐటెం సాంగ్ చేసినందుకు సన్నీ లియోన్‌కు ఏకంగా రూ.1 కోటి పారితోషికం ఇచ్చినట్లు బ్యాంక్ రికార్డుల ద్వారా అధికారులు గుర్తించారు. ప్రజల నుంచి వసూలు చేసిన అక్రమ సొమ్మునే ఆమెకు రెమ్యూనరేషన్‌గా ఇచ్చారా అనే కోణంలో ఆరా తీస్తున్న పోలీసులు... దీనిపై పూర్తి వివరణ ఇవ్వాల్సిందిగా కోరుతూ ఆమెకు నోటీసులు పంపారు.ఈ సంస్థ ప్రజల సొమ్ముతో గత డిసెంబరులో నిర్వహించిన 'కన్నడ ఉత్సవం' వేడుకల్లో పలువురు సినీ నటులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఈవెంట్‌లో పాల్గొన్నందుకు భారీగా పారితోషికాలు అందుకున్నారనే అనుమానంతో కన్నడ నటులు 'డాలి' ధనుంజయ్, సప్తమీ గౌడ (కాంతార ఫేమ్), వశిష్ఠ సింహ, రాగిణి ద్వివేదిలకు కూడా నోటీసులు ఇచ్చేందుకు సీఐడీ సిద్ధమైంది.



## ప్రభుత్వం అన్ని విధాలా

# అండగా ఉంటుంది



**స్టీల్ ప్లాంట్ ప్రమాద మృతుల కుటుంబాలకు పరామర్శ**

**ప్రమాదంపై కమిటీ నివేదిక తర్వాత చర్యలని వెల్లడి**

**అందరి పోరాటంతోనే స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నామన్న లోకేశ్**

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. ఇవాళ ఆయన విశాఖ కేజీహెచ్‌కు వెల్లి, బాధితుల కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని వారికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ వెంట కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి సంధ్యారాణి, ఎంపీ శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, చింతకాయల విజయ్ తదితరులు ఉన్నారు.బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం మంత్రి లోకేశ్ మీడియాతో మాట్లాడారు. "బాధిత కుటుంబాలకు అండగా ఉండేందుకే కేంద్ర, రాష్ట్ర ఎన్డీయే ప్రభుత్వ ప్రతినిధులుగా ఇక్కడికి వచ్చాం. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటాం. వారి కుటుంబాలకు జీవితాంతం తోడుగా నిలుస్తాం" అని హామీ ఇచ్చారు. ప్రమాదంపై ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక అందిన తర్వాత బాధ్యులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అందరం కలిసికట్టుగా పోరాడటం వల్లే స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోగలిగామని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తుచేశారు. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ కూడా బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు

## రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులు ఏటీఎంలుగా మారాయి: -రాంచందర్ రావు

తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భువనగిరి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ధాన్యం దిగుబడుల అంచనాలను రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేకపోయిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని, రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రమే రీయింబర్స్‌మెంట్ అందిస్తుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్త సేకరణలో దాదాపు 50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్పటికీ.. కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.రైతుల సమస్యలను పక్కనబెట్టి, వాస్తవాలను దాచిపెడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఇదే క్రమంలో పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసి ప్రక్షాళన ప్రాజెక్టులు సీఎం రేవంత్ రెడ్డికి 'ఏటీఎం'లుగా మారాయని రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, కేవలం 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకే తమ అభ్యంతరమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని, అలాగే కాళేశ్వరం అవినీతి అంశంలో కేసీఆర్‌ను కాపాడేందుకే ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు



# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం

### జిల్లా అధ్యక్షుల రామకృష్ణనుశాలువాపూలమాలతోసన్మానించిన గురురాజు దేశాయ్

ఎమ్మిగనూర్ జూన్ 09
యమ్మిగనూరు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈరోజు ఎమ్మిగనూరు అసెంబ్లీలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్ఆర్.ఐ. ర్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీ అక్కమ్మతోట రామకృష్ణహాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ పరిధిలో బీఎల్ఏలను నియమించుకొని ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితాల పరిశీలన చేపట్టాలని సూచించారు. ఓటరు జాబితాల్లో తప్పుగా నమోదైన వివరాలను సరిచేయడం, మరణించిన ఓటర్ల పేర్లను తొలగించడం, కొత్తగా అర్హత పొందిన ఓటర్ల పేర్లను నమోదు చేయించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగానిర్వహించాలని తెలిపారు.
అనంతరం జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ మాట్లాడుచూ రాబొయే స్థానిక ఎన్నికలలో ఎమ్మిగనూరునియోజకవర్గంలో అన్నిమండలాలలోను బిజెపి విజయకేతనం ఎగురవేయాలని కార్యకర్తలకు నాయకులకు సూచనలు చేశారు. ఒకొక్క బిజెపి కార్యకర్త వంద మందితో సమానమని మన జిల్ల అద్యక్షులు రామకృష్ణ అండదండలతో ఎక్కడ కూడా తగ్గేదిలేదని, మన దేశంలో దేశం కోసం దర్మం కోసం పోరాడే ఎకైక జాతీయపార్టీ మన బారతీయ జనత పార్టి అని ఇలాంటి పార్టిలో ఉన్నందుకు మనమంతా గర్వపడాలి అని చెప్పుకొచ్చారు. ఇతర పార్టీలలాగ ఓటుకు డబ్బులిచ్చి ఓటర్లను కొనే సాంప్రదాయం బిజెపి పార్టి లో లేదని దమ్ము దైర్యం ఉన్న కార్యకర్తలు నాయకులు మాత్రమే ఈ పార్టిలో కొనసాగుతారని కొంతసేపు కార్యకర్తలనుఉత్తేజపరిచారు. అనంతరం గురురాజ్ దేశాయ్ జిల్ల అద్యక్షులు రామకృష్ణకి శాలువా పూలమాలతో ఘనంగాసన్మానించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ మురళి నాయుడు సినియర్ నాయకులు లలిత్ జైన్ జిల్ల సినియర్ నాయకులు బి. ఎల్. నారాయణ ఎమ్మిగనూరు టౌను అధ్యక్షులు



దయాసాగర్ నందవరం మండల సినియర్ నాయకులు రామన్న గౌడుఎమ్మిగనూరు సినియర్నాయకులుటౌనుఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర జిల్ల మహిలా మూర్చా ఉపాధ్యక్షులు పద్మావతి దీజేవీ జిల్ల ఉపాద్యక్షులు లోకేశ్ దీూా త్రిసభ్య కమిటి సబ్యులు బాస్కర్ శిల్పి ఎమ్మిగనూరు రురల్ మండలాద్యక్షులు బడేసాబనందవరం మండలాద్యక్షులు రాజశేఖర్ స్వామి వివిద మోర్చ అద్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోలు డీజిల్ గ్యాస్ నిత్య అవసర సరుగుల తగ్గించాలి

### తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాసిం వలి

ఎమ్మిగనూర్ జూన్ 09
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంతరం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై అదనపు భారం మోపుతోందనిఎమ్మిగనూరుకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాసింవలి డిమాండ్ చేశారు ఆధ్వర్యంలో ఇంధన ధరల పెరుగుదలకు నిరసనగా ఎమ్మిగనూర్ ఎమ్మార్వోకార్యాలయం వద్ద జరిగినధర్నాకుసంబందించిన కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం మరింత కష్టతరంగా మారిందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి, పెరిగిన ఇంధన ధరలను తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. 2014 తర్వాత అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వ కాలంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు గణనీయంగా పడిపోయాయి. అయినా దేశంలో పెట్రోల్, డీజిల్, సీ.ఎన్.జి, వంటగ్యాస్ ధరలు తగ్గించకుండా బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ ఆయిల్ కంపెనీలకు వేల కోట్లు దోచి పెట్టింది. అలాగే పెట్రోలియం ఉ త్పత్తులపై వివిధ రకాల పన్నులు వేసి ప్రభుత్వమే ప్రజలను సొమ్మును భారీగా దోచుకుందని తెలిపారు. కుడుమృతం హయంలో రెండు నెలల రోజుల్లో కేంద్ర ప్రభుత్వం డిజిల్ గ్యాస్ ధరలు పెంచడంతో అన్ని రకాల తినుబండారాలు మరియు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు హోటల్లో భోజనం కూడా రేట్లు పెంచారని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు ఇలాంటి అప్పుడు ఈ ప్రభుత్వం తమ న్యాయం చేసిన నమకం లేదని వారు ఆవేదన చెందారు వచ్చే ఎన్నికల్లో ఓటు వేస్తే మోసపోతామని



వారు తెలిపారు ధరలు తగ్గించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కోఆర్డినేటర్ కాసింవలితెలిపారుకార్యక్రమంలో నాయకులు సభ్యులు దేశాయ్ సీనియర్ నాయకులు రాజశేఖర్ ఆచారి ఎన్ ఎస్ యు ఐ విరేష్ యాదవ్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ గోనెగండ్ల సంబంధించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

### నీట్ పేపర్ లీకేజీ పై సమగ్రమైన విచారణ జరిపి నేరస్థులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి....

### ఎన్,టి,ఏ ను రద్దు చేయాలి....

ఆళ్లగడ్డ జూన్..9
ఆళ్లగడ్డ:ఎస్ఎఫ్ఐ, ఆళ్లగడ్డ మండల కమిటీ ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలి మధ్య నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
అనంతరం ఎస్ఎఫ్ఐ మండల్ కార్యదర్శి లతీఫ్ మాట్లాడుతూ. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్య వ్యాపారం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని దేశవ్యాప్తంగా అనేక మైనటువంటి ప్రముఖ పరీక్షలు సందర్భంగా పేపర్ లీకేజీ వ్యవహారం ప్రారంభిస్తుంది ఇప్పటికే దేశవ్యాప్తంగా గత 12 సంవత్సరాల కాలంలో 89 పరీక్ష పేపర్లు లీక్ కావడం జరిగింది 48 పరీక్షలు రీ ఎగ్జామ్స్ నిర్వహించడం జరిగింది దేశవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినటువంటి నీట్ పరీక్ష 23 లక్షల మంది విద్యార్థులు రాస్తే చివరికి పరీక్ష లీకేజ్ అయిందని పరీక్ష రద్దు చేయడం జరిగింది దీని కారణంగా దేశవ్యాప్తంగా 8 మంది విద్యార్థులు ఆహాత్మకు పాల్పడడం జరిగింది దానితోపాటు దేశంలో 23 లక్షల మంది విద్యార్థులు నష్టపోవడం జరిగింది గతంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్, టి,ఏ)అనేకమార్లు పేపర్ లీక్ చేస్తున్నప్పటికీ దీని వెనకాల అనేకమంది కేంద్ర మంత్రులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర గారు ఉన్నప్పటికీ దీనిపై సమగ్రమైన విచారణ జరపడం గాని లేదా చర్యలు తీసుకోవడంలో కానీ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విప్లవం కావడం జరిగింది . ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నీట్ పరీక్ష లీకేజ్ పై సమగ్రమైన విచారణ చేసి దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి అదేవిధంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన గారు వెంటనే రాజీనామా చేయాలి భారతదేశ విద్య రంగా వ్యవస్థను కాపాడాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఆళ్లగడ్డ మండల్ కమిటీ డిమాండ్ చేయడం జరిగింది.
అదేవిధంగా రాజ్యాంగం లో ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర ప్రభుత్వం గుత్తాధిపత్యం చాలా ఇస్తూ విద్యావ్యవస్థను రోజురోజుకు తీవ్రంగా నష్టం చేస్తూ రాష్ట్రాల హక్కులు కాలు రాస్తుంది దీనికి ప్రత్యేక నిదర్శనం ఉమ్మడి జాబితాలో ఉండాల్సినటువంటి నీటి పరీక్షను రాష్ట్రానికి ఎటువంటి సంబంధం లేకుండా పూర్తిగా కేంద్రం నిర్వహిస్తుంది ఈ విధంగా కాకుండా ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంగా నీటి పరీక్ష నిర్వహించుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి రాష్ట్రాల హక్కులు కాపాడాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఆళ్లగడ్డ మండల కమిటీ డిమాండ్ చేయడం జరిగింది .
అదే విధంగా గతంలో సీబీఎస్ఈ పరీక్ష పేపర్ల పరిశీలన విషయంలో అనేక అవినీతి అక్రమాలు జరిగినప్పటికీ ఈ అంశంపై సమగ్రమైన దర్యాప్తు




సీబీఐకు అప్పజెప్పడంలో కేంద్ర ప్రభుత్వం వెనుక వేస్తుంది దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి అదే విధంగా దేశంలో ప్రముఖమైనటువంటి అనేక సెంట్రల్ యూనివర్సిటీలో చదువు చదువుతున్న వారు దేశంలో అనేక విభాగాల్లో ముందడుగులో ఉన్నారు అలాంటి సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించేటువంటి సి యు ఈ టి యూజీ టెస్ట్ను పరీక్ష మూడు రోజులు ఉందన్న సమయంలో పరీక్ష రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటన ఇవ్వడం జరిగింది . ఇది కేవలం సెంట్రల్ యూనివర్సిటీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి లాబింగ్ వ్యవహారాల నిర్వహించుకోవడం కోసం వారి అవినీతి అక్రమాలు జోబులు నింపుకోవడం కోసం సి యు టి యు యూజీ పరీక్షను రద్దు చేయడం జరిగింది వెంటనే సి యు ఈ టి యూజీ ఎంట్రన్స్ టెస్ట్ను నిర్వహించాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఆళ్లగడ్డ మండల కమిటీ డిమాండ్ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుభాష్, వలి, రాజేష్, అజయ్, దిలీప్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరల మోత ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### ధరలు తగ్గించే వరకు పోరాటాలు కొనసాగుతాయి సిపిఐ, సిపిఎం వామపక్షాల డిమాండ్

**రాజంపేట**
రాజంపేట బైపాస్ రోడ్డులో మంగళవారం పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు మరియు నిత్యావసర వస్తువుల ధరల పెంపుదలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసనలో భాగంగా ఆటోను తాడుతో లాగడం, గ్యాస్ బండ భుజాన మోసే వినూత్న రీతిలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏరియా కార్యదర్శి చిట్వేల్ రవికుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రపంచంలో ఎక్కడో జరుగుతున్న యుద్ధాలను కారణంగా చూపుతూ దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం నిరంతరం పెంచుతూ ప్రజలపై భారాన్ని మోపుతోందని ఆరోపించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ధరలు పెంచబోమని చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల అనంతరం పశ్చిమాసియా యుద్ధాలను కారణంగా చూపుతూ పది రోజుల్లో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచిందని వారు ఎద్దేవా చేశారు. ఫలితంగా పెట్రోల్ రూ.117, డీజిల్ రూ.105, గ్యాస్ సిలిండర్ రూ.3400కు చేరిందని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ ఆ తగ్గింపును ప్రజలకు చేరవేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పెరిగిన ధరల నేపథ్యంలో పన్నులు తగ్గించకపోవడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పరమయ్య సుబ్రహ్మణ్యం, రమణ, భాష సాయికుమార్, మాతయ్య, శివ, సీఐటీయూ పట్టణ కన్వీనర్ పివి రమణ, కే. ప్రసాద్, ఎన్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.



# గుడికల్ చెరువునుండి వస్తున్న కలుషిత త్రాగునీరు పట్టణప్రజలనుకాపాడండి

### -ఎమ్మిగనూరు మున్సిపాలిటీ డి ఈ రాజుకి వినతి పత్రం సమర్పించిన ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బాలరాజు

ఎమ్మిగనూర్ జూన్ 09
మాట్లాడుతూ గుడికల్ గ్రామం నుండి మురుగునీరు ఎరువు దిబ్బలనుండి నీరు ఎమ్మిగనూరుసమ్మర్ స్టోరేజ్ ట్యాంకులోకికలుషితమవుతుంది ఆ నీరు పట్టణ ప్రజలు త్రాగడం వలన పట్టణ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు అందువలన గుడికల్ చెరువుని పూసిన పూడిక తీసి గుర్రపు డెక్కన్ తొలగించి నీటిని శుద్ధి చేసి పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించాలని కోరుతున్నాం మరియు సామాన్య ప్రజలపై భారం మోపే నీటి పన్ను ను ఇంటి పన్నును తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాం ఎమ్మిగనూరు పట్టణంలో తోపుడు బండ్లు పెట్టుకొని చిన్న వ్యాపారస్తులు జీవనం కొనసాగిస్తున్నారు వీరిపైన ప్రైవేటు కాంట్రాక్టులు ఒక బండికి .30 రూపాయలు చొప్పున రుసుము వసూలు చేస్తున్నారు మునిసిపాలిటీ గెజెక్ట్ ప్రకారంగా వసూలు చేయాలి దానికి విరుద్ధంగా అధికంగా వసూలు చేస్తున్న కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలి పండ్లు గోబీ పానీ పూరి ఉగ్గాని బజ్జీ మిక్చారు చికెన్ పకోడా ఆమ్లెట్ కూరగాయల బండ్లు అరటి పండ్లు మామిడి పండ్లు అనేక రకాలు తోపుడు బండ్లు వారికి అధిక భారం మోపడం వల్ల చిన్న వ్యాపారస్తులు ఇబ్బందులకుగురవుతున్నారు ఇలాంటి చిన్న చిన్న వ్యాపారస్తులకు న్యాయం చేయాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి సత్యన్న ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి బాబు సి నాగరాజు వెంకటేష్ ఎల్లప్ప యూసుఫ్ పాల్గొన్నారు మల్లేశు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పశువుల సావిడి దగ్ధం

రేపల్లె నిజాంపట్నం జూన్ 9
నిజాంపట్నం మండలం ఆమదాల పల్లి పంచాయతీ పరిధిలోని కొమరవోలు మంగళవారం ఉదయం విద్యుత్ షార్ట్కట్ తో పశువుల చావిడి దగ్ధమైంది గుమ్మడి రవికుమార్ కు చెందిన పశువుల సావిడి ఈ మంటలలో ఆహుతి అయింది ఒక్కసారిగా మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న జడ్పిటిసి నర్రా సుబ్బయ్య సంఘటన స్థలాన్ని సందర్శించి నష్టపోయిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.. అగ్నిమాపక సిబ్బంది



వెంటనే సంఘటన జరిగిన స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశారు.. బాధిత కుటుంబాన్ని జడ్పిటిసి నర్రా సుబ్బయ్య పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు

# కౌతాళంలో బాలయ్య పుట్టినరోజు సందర్బంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

### - ముఖ్య అతిథులుగా రామకృష్ణ రెడ్డి, సురేష్ నాయుడు

కౌతాళం ్ జూన్ 9:-
మంత్రాలయం నియోజకవర్గం కౌతాళంలోని కృష్ణదూత ఆశ్రమంలో ఏర్పాటు చేసిన హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో కోట్లమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ, సినీ ఇండస్ట్రీని షేక్ చేస్తున్న నందమూరి బాలకృష్ణకి ముందుగానే టీడీపీ శ్రేణులు పుట్టినరోజు రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణ రెడ్డి, మండలం అధ్యక్షులు సురేష్ నాయుడు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించే బిడ్డ, నందమూరి వారసత్వానికి ప్రతిరూపం మా నందమూరి బాలయ్య అని, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా అందిస్తున్న సేవలు





మా కార్యకర్తలందరికి స్ఫూర్తిదాయాకం అని కొనియాడారు. రేపు జరుపుకుంటున్న జన్మదిన వేడుకలు హోట్టహాసంగా మా అభిమానంతో ప్రజలకు మాకు తోచిన సహాయం అందివ్వాలని రక్తదానం శిబిరం ఏర్పాటు చేసి తద్వారా కొంతమందికి సహాయం చేయాలని 50 మంది రక్తదానం చేసారు .ఈ కార్యక్రమానికి సింగల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు,టి.బి.పి చైర్మన్ టిప్పు సుల్తాన్, మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, సీనియర్ నాయకులు రామలింగ, చంద్ర, మారెప్ప, ముకన్న, గిరి, డా"రాజానందు, బాలయ్య గారి అభిమానులు నరసింహా నాయుడు, రెహమాన్, బజారి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# దిమిలి గ్రామదేవత ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

### అమ్మవారి ఉత్సవాలకు 35,000/- వేలు రూపాయలు విరాళం అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం రిపోర్టర్ జూన్ 09
పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం దిమిలి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గమ్మ గ్రామదేవత ఉత్సవాలుకి గ్రామస్తుల ఆహ్వానం మేరకు విచ్చేసిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు గ్రామదేవత ఉత్సవాల నిర్వహణ కోసం ఎమ్మెల్యే (ముప్పై ఐదు వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఎమ్మెల్యే గారి సహకారానికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ



సుఖశాంతులు,ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

TGTEL/25/A3190
నేటి దిక్సూచి
తెలుగు దిన పత్రిక
బుధవారం 10 జూన్ 2026

# పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలు తగ్గించాలి

## వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య....







పత్తికొండ రిపోర్టర్ జూన్..9

పత్తికొండ:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల నిత్యావసర వస్తువులతో పాటు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు ఆకాశాన్నింటుతున్నాయని, వీటిని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ( సిపిఐ.సిపిఎం ) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా 09-06-2026న పత్తికొండ పట్టణం నాలుగు స్తంభాల కుడలి లో వినూత్నంగా వంట చేస్తూ భారీ రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

పి.రామచంద్రయ్య

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆనంద్ బాబు లు ముఖ్య అతిథిలుగా పాల్గొని

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ, ఇక్కడ కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడం కోసం ప్రభుత్వం ధరలను తగ్గించకుండా ప్రజల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా వంట గ్యాస్ ధరల పెంపుతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్ తలకిందులైందని, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరణ్, అమెరికా యుద్ధం పై డ్రామా సాకు తో

పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం రవాణా రంగంపై పడి, తద్వారా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆయన విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు

ప్రజల కోసమే ప్రశ్నించడానికి వచ్చాను అన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నోరు మెదపడం లేదు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ భూములు మాత్రం 95 పైసలకే ఇస్తామని చెబుతున్నారు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ మరియు నిత్యవసర వస్తువు ధరలు పెరిగి ప్రజలపై మోయలేని భారన్ని తగ్గించొచ్చు కద అని తెలిపారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు మేం పెట్రోలు డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచమన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే

నీట్ పరీక్ష పత్రాలు లీకైన నరేంద్ర మోడీ ప్రభుత్వం అసమర్ధతను ప్రజల దృష్టి మళ్లించి పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు రోజురోజుకి పెంచుతూ ప్రజలని దోచుకుంటున్నారని తెలిపారు. తక్షణమే పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, ధరలను అదుపు చేయడంలో విఫలమైతే రాబోయే రోజుల్లో వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి యు కారమంచి సిపిఎం నాయకులు దస్తగిరిల అధ్యక్షతన జరిగినది

ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రాస్తారోకో కారణంగా పత్తికొండ ప్రధాన రహదారిపై కాసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది.

కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ గురుదాస్ సిపిఎం సీనియర్ నాయకులు రంగారెడ్డి ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్ కారన్న నెట్టకంటయ్య వెంకట్ రాముడు సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి సిపిఐ మండల సహాయ కార్యదర్శి కాసిం ఏఐటియుసి తాలూకా కార్యదర్శి రంగన్న గుండు భాష సిఐటియుసి మండల కార్యదర్శి రవిచంద్ర గోపాల్ రైతు సంఘం మండల అధ్యక్షుడు పెద్దమని మాదన్న సిద్దయ్య గౌడ్ కారన్న పట్టణ సహాయ కార్యదర్శి ఎం శ్రీనివాసులు ఉరుకుందు. ఏ ఐ ఎస్ ఎఫ్ మండల కార్యదర్శి శివ ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శి లు పరమేష్ సిద్ధ లింగప్ప పెద్దయ్య అల్తాఫ్ రవి శంకర. ఉపేంద్రమహిళలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# సర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

పత్తికొండ జూన్..9

పత్తికొండ:స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్లు ( బిఎల్ ఓ లు), పార్టీ నాయకులు అప్రమత్తంగా వ్యవహరించి ఓటరు జాబితా రూపకల్పనలో కీలక పాత్ర పోషించాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు సూచించారు.

ఈ మేరకు మండల కేంద్రమైన మద్దికెర డీపీఎపి కళ్యాణ మండపం లో మండల కన్వీనర్ అధ్యక్షతన బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ గారు మాట్లాడుతూ, సర్ కార్యక్రమంలో భాగంగా దాదాపు నెల రోజుల పాటు గ్రామాలు, పట్టణ వార్డుల్లో ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. చోటుచేసుకున్న బూత్ లెవల్ ఏజెంట్లు మరింత అప్రమత్తంగా, చురుకుగా పనిచేయాలని సూచించారు.

ప్రతిరోజూ వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు, న్యూట్రల్ ఓటర్ల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడి వారి వివరాలను సేకరించాలని, అలాగే బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సర్వే ప్రక్రియను



పర్యవేక్షించాలని కోరారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ నాయకులు,ఎంపీపీ,జడ్పీటీసీ, మండల కన్వీనర్ ,జిల్లా కమిటీ నాయకులు, మాజీ సర్పంచులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు,మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణలు...

# విద్యార్థుల నైపుణ్యాలకు దోహదం....

రేపల్లె టౌన్ జూన్ 9... ం

విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత సంఖ్య నైపుణ్యాల పెంపునకు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణలు ఎంతో దోహదపడతాయని రాష్ట్ర ఎఫ్ ఎల్ ఎన్ పరిశీలకులు సుభాని జిల్లా కోఆర్డినేటర్ జ్ఞాన్ ప్రకాష్ అన్నారు రేపల్లెలో జరుగుతున్న శిక్షణలను వారు పరిశీలించి బోధనా విధానాలు శిక్షణ నిర్వహణను సమీక్షించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు కోర్సు డైరెక్టర్ ఎంఈఓ సురేష్ కె.ఆర్.పిలు హరిబాబు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సర్వేపల్లి విద్యా కిట్లు వచ్చేశాయి

### ఉమ్మడి గుంటూరు జిల్లాలకు 3.34 లక్షల పైగా కి ట్లు..

### పాఠశాలల పునః ప్రారంభం కాగానే పంపిణీకి ఏర్పాట్లు

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె జూన్ 9

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం సర్వేపల్లి రాధాకృష్ణ పేరిట విద్య కిట్లు సిద్ధమయ్యాయి విద్యార్థులు సంఖ్య ఆధారంగా ఆయా కిట్లను జిల్లాల వారీగా మండలాలకు పాఠశాలలకు కేటాయించారు ఆయా కిట్లలో విద్యార్థులకు అవసరమైన మూడు జతల ఏకరూప దుస్తులు బ్యాగు బూట్లు బెల్ట్ వాటి పుస్తకాలు నోటు పుస్తకాలు ప్రాథమిక ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వేరువేరుగా డిక్షనరీలు ఉన్నాయి వచ్చేవారం లో పాఠశాలల పున ప్రారంభయే నేపథ్యంలో అప్పటికి పాఠశాలకు విద్యా కిట్లు చేరేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు పాఠశాలల పున ప్రారంభం రోజునే విద్యార్థులకు వీటిని అందించాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది ఇందుకు తగ్గట్టుగా అధికారులు ఏర్పాటు చేసుకుంటున్నారు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 3.34 లక్షల కిట్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు విద్యార్థులకు 1528 లక్షల పుస్తకాలు అవసరం కాగా ఇప్పటికే 14.64 లక్షల పుస్తకాలు వచ్చాయి 5 32 లక్షల నోటు పుస్తకాలు.. మూడు లక్షల పైగా దుస్తుల కిట్లు.. 2.80 లక్షల వరకు బూట్లు బ్యాగులు 1.5 0 లక్షలు బెల్ట్ లు మండల విద్యాశాఖ ఓనరుల కేంద్రాలకు చేరుకున్నాయి మండల విద్యా వనరుల కేంద్రాల నుంచి వాటి పరిధిలోని పాఠశాలలకు ఆయా కిట్లను రవాణా చేసేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాటులు చేస్తున్నారు



# భూముల రీ సర్వే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

బాపట్ల జిల్లా ఇన్చార్జి బాపట్ల జూన్ 9



బాపట్ల :ప్రభుత్వం చేపట్టిన ఐదో విడత భూముల రీ సర్వే ప్రక్రియ సమర్థంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ భూపరిపాలన ముఖ్య కమిషనర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. రీ సర్వే ప్రక్రియపై రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సి సి ఎల్ ఎ కార్యదర్శి జయలక్ష్మి మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదవ విడత భూముల రీ సర్వే ప్రక్రియలో ఎంపిక చేసిన గ్రామాలన్ని పూర్తి చేయాలని జయలక్ష్మి చెప్పారు. బాపట్ల జిల్లాలో ఐదవ విడుదలో 28 గ్రామాలు ఎంపిక చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సి సి ఎల్ ఏ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. మొత్తం మీద ఐదో విడతలో 48,627 మందికి సంబంధించిన భూములకు రీ సర్వే చేయాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి ఇంచార్జి జిల్లా సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడి శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహణ

### -మండలవైద్యాధికారిణి డాక్టర్ పాలడుగు శృతి మౌనిక ;

తెనాలి అమర్తలూరు జూన్ 9 :



ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమము ప్రతినెల 9వ తేదీన అమర్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించుచున్నట్లు మండల వైద్యాధికారిణి డాక్టర్ పాలడుగు శృతి మౌనిక పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామంలలోని గర్భిణీస్త్రీ లందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ,ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమము ప్రారంభించి ఈరోజుకు పది సంవత్సరములు పూర్తి అయినందుకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజలందరూ యోగాసనాలు నేర్చుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని అన్నారు. యోగాసనాల అభ్యసన కార్యక్రమము యం.యల్ హెచ్.పి.ఎం. శిరీష నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు అయ్యే విధంగా చర్యలు తీసుకున్నట్లు దీనికి అందరూ సహకరించాలన్నారు. 14 - 15 సంవత్సరాలలోపు బాలికలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు హెచ్.పి. వి.వ్యాక్సిన్ వేస్తున్నట్లు, ఈ వయస్సు వారు అందరూ ఈ వ్యాక్సిన్ ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ పాలడుగు శృతి మౌనిక, పిహెచ్ఎన్ సిహెచ్ శివ సామ్రాజ్యం ,ఆరోగ్య విస్తరణాధికారి కొల్లి శ్రీనివాసరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ పుట్టగుంట శ్రీనివాసరావు ,ఎంఎల్ హెచ్. పి .ఎం శిరీష హెల్త్ అసిస్టెంట్ మేకా శంకరప్రసాద్ ,జి. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు తగ్గించాలి

### 10 వామపక్ష కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో పేటేరు అంకమ్మ చెట్టు వద్ద రాస్తారోకో

రేపల్లె పేటేరు జూన్ 9..

పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు తగ్గించాలని 10 వామపక్ష కమ్యూనిస్టు పార్టీల రాష్ట్రవ్యాప్త రాస్తారోకో నిరసన కార్యక్రమాల పిలుపునందుకొని రేపల్లె మండలం పేటేరు గ్రామంలో సిపిఐ (ఎంఎల్) నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ప్రదర్శన అంకమ్మ చెట్టు దగ్గర నుండి గౌడ పాలెం రాములవారి గుడి వైపుగా సాగింది. పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు తగ్గించాలని అమెరికా సామ్రాజ్యవాద



అనుకూల విధానాలు విడనాడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను సంఘటిత పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలని నినాదాలు ఇచ్చుకుంటూ ప్రదర్శన సాగింది.అనంతరం పాలకుల విధానాలను నిరసిస్తూ మరివాడ వెంకట్రావు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో మరివాడ వెంకట్రావు, కౌతరపు సీతారామయ్య, జానం భాస్కరరావు, జగ్గారపు కోటేశ్వరావు, గోలి వీరరాఘవయ్య, దివి హేమాద్రి కోటేశ్వరావు, కున్నెర్ల రాఘవ, చందోలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల నూతన ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన హరికుమార్

బాపట్ల జిల్లా బాపట్ల..

బాపట్ల జిల్లా బాపట్ల నూతన ఆర్డీవోగా నియమితులైన హరికుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు



# రేపల్లె ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో పెద్ద ఎత్తున రాస్తారోకో

రేపల్లె టౌన్... జూన్ 9

పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు తగ్గించాలని రేపల్లె బస్టాండ్ సెంటర్లో సీపీఎం,సిపిఐ, సిపిఐ(ఎంఎల్) వామపక్ష పార్టీలు రాస్తారోకో... రాష్ట్ర వ్యాప్తంగా పెరుగుతున్న ఆయిల్,గ్యాస్ ధరలునీ నిరసిస్తూ రేపల్లెలో వామపక్ష పార్టీలు సిపిఐ,సిపిఎం,సిపిఐ(ఎంఎల్) పార్టీలు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్,సిపిఐ నాయకులు కె.రమేష్,సిపిఐ (ఎంఎల్) నాయకులు ఎం. శోభారాణిలు మాట్లాడుతూ సామాన్య ప్రజలపై బారాలు తగ్గించేలాగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచనలు చేయకుండా పన్నుల రూపంలో వేలకోట్ల రూపాయలు పేదల దగ్గర వసూలు చేస్తున్నారని విమర్శించారు,కేంద్రంలో మోడీ ప్రభుత్వం ధరలు తగ్గించడానికి ప్రయత్నించకుండా పొదుపు చర్యలు అంటూ పక్కదోవ పట్టిస్తూ ప్రచారం చేయటం సిగ్గుచేటు,ప్రపంచానికే ప్రమాదమైన సామ్రాజ్యవాదం పెంచి పోషిస్తున్న అమెరికా ట్రంప్ ఆంక్షలుకు నరేంద్ర మోడీ లోబడటం వల్ల దేశంలో ఆయిల్ మీదే కాకుండా నిత్యవసర వస్తువులు ఎరువులు రైతాంగ పంటలపై ధరల ప్రభావం పడుతుందని విమర్శించారు, వెనిజులా,రష్యా చమురు




కొనుగోలుచేయుటం ద్వారా ప్రజల మీద వారాలు పడకుండా చేయవచ్చు,కానీ సామ్రాజ్యవాద దేశమైన ఆమెరికా ఒత్తిడికి,లోబడి మోడీ ప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపుతున్నారని అన్నారు,రాష్ట్రంలో కృష్ణా గోదావరి కేజీ బేసిన్ లో గ్యాస్ నిల్వలను రాష్ట్రానికి 50% వాటా ఇవ్వాలని అప్పుడు రాష్ట్ర ప్రజలకు అత్యంత తక్కువ ధరకు గ్యాస్ అందించవచ్చు, ధరల భారం నుంచి రాష్ట్ర ప్రజలను కాపాడవలసిన కూటమి ప్రభుత్వం మోడీ భజన చేస్తూ పొదుపు చర్యలు అంటూ ప్రచారం చేసుకోవడం ప్రజలను మోసం చేయడమే, పక్క రాష్ట్రాల్లో మనకంటే తక్కువకు పెట్రోలు డీజిల్ దొరుకుతుంది, రాష్ట్రంలో కేజీ బేసిన్ గ్యాస్ ను రిలయన్స్ గుజరాత్ లాంటి రాష్ట్రాలకు తీసుకువెళ్లి ప్రపంచవ్యాప్తంగా వ్యాపారం చేసుకుంటున్నాం పట్టించుకోకపోవడం అంటే ధరలు తగ్గించాలని చిత్తశుద్ధి లేదని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం,సిపిఐ,సిపిఐ (ఎంఎల్) నాయకులు కొప్పుల.గోపి,సిహెచ్.లక్ష్మణ్,ఎం. ఈశ్వరరావు,కె.ఆశీర్వాదం,కే.రమేష్,డి.ఆగస్టీన్,వై.నవీన్,కే.మరియదాసు తదితరులు పాల్గొన్నారు

# గొరిగిపూడి లో రైతులకు అవగాహన సదస్సు--ఏవో బ్రహ్మ రెడ్డి

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె బట్టిప్రోలు ప్రతినిధి భట్టిప్రోలు మండలం గొరిగిపూడి గ్రామంలో పంట సాగుదారుల హక్కు పత్రాల పై అవగాహన సదస్సు మరియు ఖేత్ బచావో అభియాన్(పొలం సంరక్షణ ప్రచారం) నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గురిగి విఆర్ఓ సిహెచ్ పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కౌలు రైతు చట్టం 2019 ప్రకారం కౌలు రైతులు వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందటానికి ఈ కార్డు తీసుకున్న ప్రతి కౌలు రైతు కి 11 నెలల వరకు పండించే పంట పై హక్కు కలిగి వుంటాదని తెలిపారు.ఈ సి సి ఆర్ సి కార్డులు అందజేయుటకు కౌలు రైతులు ను గుర్తించి ప్రతి కౌలు రైతు కి సి సి ఆర్ సి కార్డ్ అందజేయాలని గ్రామ రెవెన్యూ అధికారులకు సూచించారు. అందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి భట్టిప్రోలు బి.బ్రహ్మరెడ్డి మాట్లాడుతూ ఈ కౌలు రైతు కార్డ్ పొందటం ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు వచ్చే అవకాశం ఉంటుందని అందులో అన్నదాత సుఖీభవ,సున్నా వడ్డీ పంట రుణాలు, పంటల భీమా,పంట నష్ట పరిహారం, పండించిన పంట అమ్ముకోవడానికి , పంట రుణాలు పొందటానికి ఈ కార్డు ఉపయోగ పడుతుందని తెలిపారు.కావున గ్రామాలలో ప్రతి కౌలు రైతు ఈ సి సి ఆర్ సి కార్డు పొందాలని తెలిపారు.ఈ కార్డు కోసం కౌలు రైతులు మీ సచివాలయం లోని గ్రామ రెవెన్యూ అధికారి నీ సంప్రదించాలని కోరారు.అదేవిదంగా ఈ కార్యక్రమం గ్రామ స్థాయిలో రైతులకు ప్రత్యక్షంగా ఈ క్రింది కీలక అంశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఎరువుల సమర్థవంతమైన మరియు సమతుల్య వినియోగం అధిక ఎరువుల వాడకం తగ్గింపు. నానో ఎరువులు మరియు జీవ ఎరువుల ప్రోత్సాహం. శాస్త్రీయ పోషక యాజమాన్యం కోసం మట్టి నమూనాల సేకరణ మరియు మట్టి పరీక్ష. మట్టి పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగం. మట్టి ఆరోగ్యం ఆధారంగా అనువైన మరియు లాభదాయక పంటల గుర్తింపు. పప్పుధాన్యాల మిషన్,నూనెగింజల మిషన్ మరియు పత్తి మిషన్‌పై అవగాహన. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం. రైతులకు ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ పథకాలు మరియు కార్యక్రమాలపై అవగాహన.పి ఎం-కిసాన్ పథకం మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమం. యూరియా ఆన్‌లైన్ పంపిణీ మరియు యూరియా,డి ఏ పి



వ్యవసాయేతర అవసరాలకు మళ్లింపును నిరోధించడానికి ఎరువుల విక్రయాల పర్యవేక్షణ.సూక్ష్మపోషకాల వినియోగం మరియు సమగ్ర పోషక యాజమాన్యం ప్రోత్సాహం. సమతుల్య ఎరువులు,పచ్చిరొట్ట ఎరువులు మరియు సేంద్రియ/జీవ ఉత్పత్తుల వినియోగంలో రైతులకు శిక్షణ ఇచ్చి వారి సామర్థ్యాన్ని పెంపొందించడం. జరుగుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకు రాలు,గ్రామ రెవెన్యూ అధికారి సిహెచ్ పుల్లయ్య,మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# జిల్లాలో 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన లక్ష్యం

**-56 పాఠశాలల్లో 'అనంత అరణ్య' ప్లాంటేషన్ కార్యక్రమం-జలధార - జలహారతి పనులు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి**

**-హార్టికల్చర్ విస్తరణతోనే రైతుల ఆదాయం, జిల్లా జీడీపీ పెరుగుతుంది : కలెక్టర్ రాజకుమారి**

నంద్యాల, జూన్ 09:-

జిల్లా ఆర్థికాభివృద్ధి, రైతుల ఆదాయాల పెంపు లక్ష్యంగా హార్టికల్చర్ విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా జిల్లా జీడీపీని గణనీయంగా పెంచేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కార్యాచరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపీడీఓలు, ఉపాధి హామీ, జలవనరులు తదితర శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో హార్టికల్చర్ విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన, అనంత అరణ్య (అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్), జలధారజలహారతి కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో అమలవుతున్న అనంత అరణ్య (ఖఎణ ాౄీఖత్ఫ్అశీఅ) కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. హార్ట్‌ఫుల్‌నెస్ ఫౌండేషన్ సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిక చేసిన 56 విద్యాసంస్థల్లో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, కంపోస్ట్ పిట్స్, సోక్ పిట్స్, సోలార్ ఎనర్జీ వినియోగం వంటి కార్యక్రమాలు చేపట్టి వాటిని నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

జిల్లా ఆర్థికాభివృద్ధిలో హార్టికల్చర్ కీలక పాత్ర పోషిస్తోందని... ప్రస్తుతం 49 వేల హెక్టార్లలో సాగవుతున్న ఉద్యానవన పంటలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం 49 వేల హెక్టార్లలో సాగవుతున్న హార్టికల్చర్ ద్వారా సుమారు రూ.7,500 కోట్ల ఆదాయం లభిస్తుండగా, 2.70 లక్షల హెక్టార్లలో సాగవుతున్న సంప్రదాయ వ్యవసాయం ద్వారా రూ.3,500 కోట్ల ఆదాయం మాత్రమే వస్తోందని వివరించారు. రైతుల ఆదాయాలు, జిల్లా జీడీపీ, తలసరి ఆదాయాన్ని పెంచేందుకు హార్టికల్చర్ విస్తరణపై అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. డోన్, మహానంది వంటి ప్రాంతాల్లో ఉద్యానవన పంటల ద్వారా అధిక ఆదాయాలు వస్తుండగా, వరి సాగుపై అధికంగా ఆధారపడుతున్న కొన్ని మండలాల్లో తలసరి ఆదాయం తక్కువగా ఉందని పేర్కొన్నారు. రైతులను అధిక ఆదాయం వచ్చే పంటల వైపు మళ్లించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ-=జు+ూ) ద్వారా ఈ ఏడాది 5,000 ఎకరాల్లో హార్టికల్చర్ ప్లాంటేషన్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఏ ప్రాంతానికి ఏ పంట అనుకూలమో గుర్తించి రైతులకు అవగాహన కల్పించాలని, లబ్ధిదారుల ఎంపిక, సాగు వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని ఆదేశించారు.ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో యువత, మహిళా సంఘాలు, ఆసక్తి కలిగిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పాలు ఆధారిత ఉత్పత్తులు, గోంగూర పికిల్స్, మిల్లెట్ ఉత్పత్తులు, ఆర్గానిక్ సోప్స్, బేకరీ ఉత్పత్తులు తదితర యూనిట్ల స్థాపనకు బ్యాంకు రుణాలు, సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని



తెలిపారు. జూలై నెలలోపు కనీసం 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని ఆదేశించారు.

జిల్లాలో పశుసంవర్ధక రంగం ద్వారా సుమారు రూ.5,000 కోట్ల ఆదాయం లభిస్తోందని, పాల ఉత్పత్తిని పెంచేందుకు పశువులకు నాణ్యమైన మేత, దాణా అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం రోజుకు 11 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుండగా, జిల్లాకు 16 లక్షల లీటర్ల ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు.జలధార - జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన 2,150 పనులలో 761 పనులు పూర్తయ్యాయని, ఇంకా పూర్తి కాని పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా తక్కువ ప్రగతి నమోదైన మండలాల్లో అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు.

# వైసిపి ఆధ్వర్యంలో సర్ బూత్ కమిటీ సభ్యుల సమావేశం అవగాహన కార్యక్రమం

రేపల్లె టౌన్ జూన్ 9

రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ నాయకత్వం లో సర్ బూత్ కమిటీ సమావేశం లకు అవగాహన సదస్సు) ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సమావేశము పట్టణంలోని రైలు పేటలో గల పాలాటి సీతారామ యోగిని కళ్యాణ మండపంలో మంగళవారం నాడు నిర్వహించారు రేపల్లె నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నాగమోహన కృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది



నియోజకవర్గ పరిశీలకులు అడప శేషు వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు సర్ ప్రోగ్రాం టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు అవుతు శ్రీనివాస రెడ్డి జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి బి ఎల్ ఏ లు పట్టణ .. వైసిపి అధ్యక్షులు కరేటి శేషగిరిరావు రాష్ట్ర కార్యదర్శి వై మదన్ మోహన్ సహాయ కార్యదర్శి చి మట బాలాజీ పట్టణ వైసీపీ మహిళ విభాగం అధ్యక్షురాలు వీసం నాగలక్ష్మి మహిళా ప్రతినిధులు వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నాగారపమ్మ తల్లిని దర్శించుకున్న మేడా విజయ శేఖర్ రెడ్డి

**రాజంపేట**

రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లి మండలం పెద్దినేని కాల్వ గ్రామంలో వెలసిన శ్రీ నాగారపమ్మ అమ్మవారిని రాజంపేట టీడీపీ నాయకుడు మేడా విజయ శేఖర్ రెడ్డి మంగళవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.పెద్దినేని కాల్వ మాజీ సర్పంచ్ నాగేంద్ర ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని నాగారపమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దినేని కాల్వ మాజీ సర్పంచ్ నాగేంద్ర, రాయవరం వైస్ సర్పంచ్ ఆకుల శివకుమార్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

## పదవి రాలేదని అసంతృప్తితో పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేయడం తగదు: -మంచి శివకుమార్

**ప్రొద్దుటూరు, జూన్ 9,**

తమ వ్యక్తిగత రాజకీయ అసంతృప్తులను జనసేన పార్టీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై విమర్శల రూపంలో వ్యక్తపరచడం సరికాదని జనసేన నాయకుడు మంచి శివకుమార్ పేర్కొన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాజ్యసభ అవకాశం దక్కకపోయిన నేపథ్యంలో పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం రాజకీయ పరిపక్వతకు నిదర్శనం కాదన్నారు. ఆర్అండ్‌బీ బిల్లులు లేదా ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అంశాలపై ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత శాఖ మంత్రులను ప్రశ్నించాలే తప్ప, వాటికి సంబంధం లేని పవన్ కళ్యాణ్‌ను విమర్శించడం సమంజసం కాదని అన్నారు.కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ కడప జిల్లాలో జనసేనకు తగిన రాజకీయ ప్రాధాన్యం దక్కలేదని, అయినప్పటికీ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కార్యకర్తలు, నాయకులు సంయమనంతో వ్యవహరించారని తెలిపారు. కూటమి బలోపేతం కోసం ఎన్నో సందర్భాల్లో మౌనం పాటించామని, దానిని బలహీనతగా భావించవద్దని హెచ్చరించారు.జనసేన కార్యకర్తలు పదవుల కోసం కాకుండా ఆత్మగౌరవం, ప్రజాసేవ కోసం పనిచేస్తున్నారని శివకుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవహారాలపై విమర్శలు చేసే ముందు సంబంధిత మంత్రులు, అధికారులను ప్రశ్నించాలని సూచించారు.రాజకీయాల్లో పదవి రాకపోవడం సహజమేనని, అయితే ఆ అసంతృప్తిని మిత్రపక్షాలపై ఆరోపణల రూపంలో చూపించడం సరైన విధానం కాదన్నారు. వాస్తవాలను పక్కనబెట్టి జనసేన పార్టీపై విమర్శలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని వ్యాఖ్యానించారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు బాబ్జి, సంజీవ్, నాగమునెయ్య, శివ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కరెంట్ పతకాన్ని రజకులు సద్వినియోగం చేసుకోండి.

**బి. కోడూరు**

ఈరోజు 09/06/2006 11:00గంటలకు కడప నగరములోని జిల్లా ఏ.పీ ఎస్.పి.డి.సి.ఎల్. ఇంచార్జ్ ఎస్. ఇ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ మధుసూదన్ గారికి కడప జిల్లా రజక సంఘం నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము లాండ్రిలు నడుపుకొంటూ జీవిస్తున్న రజకులకొరకు ఉచిత కరెంటు పతకాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలుచేయాలని కోరడమైనది. ఈసందర్బముగా ఈ ఈ మధుసూదన్ గారు స్పందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పతకాన్ని అమలుచేస్తామని చెప్పారు. కావున లాండ్రీలు నడుపుకొనే రజకులు స్థానిక కరెంటు ఆఫీస్ ఏ ఈ గారిని కలిసి వారికి కావలిసిన ధ్రువ పత్రాలు అందజేసి ఈ పతకాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేయడమైనది.ఈ కార్యక్రమములో పాల్గొన్న రజక నాయకులు చేలోరవి జిల్లా అధ్యక్షులు, సి. కృష్ణమూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎరికలయ్య, పిచ్చయ్య జిల్లాపాధ్యక్షులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy- 500070. Telangana State, and Published from 17-10-25, Plot No. 1
H.No. 4-136/12, Tukkyamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 9866334557, 9100900931,7989151815